## నేడు ఖానాపురంలో 'పెద్ది' ప్రచారం

ఖానాపురం, నవంబర్ 15: బీఆర్ఎస్ నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం మండలంలోని పది గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 8గంటలకు చిలుకమ్మనగర్, 9గంటలకు కీర్యతండా, 9.45గంటలకు దబీర్‌పేట, 10.45కు చిలుకమ్మతండా, 11.45కు పర్శతండా, 12గంటలకు అయోధ్యనగర్, 12.30గంటలకు అశోక్‌నగర్, భోజన విరామం తర్వాత సాయంత్రం 5గంటలకు బండమీది మామిడితండా, 6గంటలకు మనుబోతులగడ్డ, 7గంటలకు పెదమ్మగడ్డ, 7.30 గంటలకు ఖానాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య కోరారు.

## కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

ఖానాపురం, నవంబర్ 15: బుధరావుపేటకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పెద్దిని ఎమ్మెల్యేగా తొలిసారి గెలిపించుకుంటే ఎన్నో ఏళ్లుగా ఎవరూ చేయలేని పనులను చేసి చూపారని తెలిపారు. పాకాలకు గోదావరి జలాలను తీసుకువచ్చిన అపర భగీరథుడు పెద్ది అని కొనియాడారు. మరోసారి పెద్దిని గెలిపించుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కోడి అశోక్, ఎల్లమ్మ, నీలమ్మ, వీరమ్మ, ఫాతిమా, ముంతాజ్, గౌస్, కొమురయ్య, నరేశ్, యాదమ్మ, శంకర్‌తోపాటు 50 మంది చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు యాకుబ్‌పాషా, ఎంపీటీసీ సుభాన్‌బీ, మౌలానా, నాగరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.


ఎంపీపీ ప్రకాశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

## 'పెద్ది'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

నెక్కొండ, నవంబర్ 15: ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు కళ్లెపెల్లి సురేశ్ కోరారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదునూరి రమేశ్ ఆధ్వర్యంలో మండలంలోని అమీన్‌పేట దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళిత బంధు పథకంతో దళిత జీవితాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, దళితులంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలుపురి దయాకర్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తడుగుల జనార్దన్, బీఆర్ఎస్ మండల నాయకుడు ఈదునూరి వెంకన్న పాల్గొన్నారు.


అమీన్‌పేట దళిత కాలనీలో ఎస్సీ సెల్ నాయకుల ప్రచారం

## బీసీ ఏలో కలిపే హామీని ఉపసంహరించుకోవాలి

నర్సంపేట, నవంబర్ 15: కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజ్‌లను బీసీ ఏలో కలుపుతామన్న హామీని ఉపసంహరించుకోవాలని బీసీఏ పరిరక్షణ హక్కుల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ భయ్యా సాంబమూర్తి కోరారు. బుధవారం నర్సంపేట గంగపుత్ర సంఘం భవనంలో గుంటిసంజీవ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీఏలో కలపొద్దన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉన్న బీసీ డీకి సంబంధించిన ముదిరాజ్‌లను బీసీ ఏలో కలుపుతామని కామారెడ్డి సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించడం బీసీఏ లోని కులాలపై వివక్షను తెలియజేస్తోందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టొద్దని, కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. నాయకులు జీజుల సాగర్, తుంగతుర్తి రమేశ్, డోలి స్వామి, మేదరబోయిన రాంకిషోర్, డోలి మహేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీఏ హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ సాంబమూర్తి


నర్సంపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజినీ కిషన్ ప్రచారం


నర్సంపేట పదో వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు


ద్వారకపేట ఆరో వార్డులో ప్రచారంలో కౌన్సిలర్ శ్రీదేవి

# కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్
- 'పెద్ది'ని గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

నర్సంపేట, నవంబర్ 15: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మొద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం నర్సంపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని, గతంలో చాలాసార్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రైతుబంధు నిలిపివేస్తామని, 3గంటల కరెంటు చాలు అంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే అంధకారం కావడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్‌తోనే పదేండ్లుగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపిస్తే ఎంతో అభివృద్ధి చేస్తారని తెలిపారు. కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాగిశెట్టి పద్మప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జి డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ముగ్దుంపురం, ద్వారకపేట, ఇటుకాలపల్లిలో..

నర్సంపేట రూరల్: ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి, బీఆర్ఎస్ బీసీ సెల్ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, అర్శనపెల్లి వెంకటేశ్వర్లు, నర్సంపేట పట్టణం ద్వారకపేట 6, 7వ వార్డుల్లో కౌన్సిలర్లు రామసహాయం శ్రీదేవి, మినుముల


గిర్నిబావిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజు, రామసహాయం సుధాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాయిడి రవీందర్‌రెడ్డి, ఇటుకాలపల్లిలో సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్య వీరన్న, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, వినయ్ ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. చక్రంతండా, చిన్నగురిజాలలో కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.

### బీఆర్ఎస్‌కే బంజారాల మద్దతు

నల్లబెల్లి: తండాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి తాము మద్దతు ఇస్తున్నట్లు లంబాడా గిరిజనులు మండలంలోని అర్వయ్యపల్లితండా సర్పంచ్ మమతా నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది గెలుపే లక్ష్యంగా మండల ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాల ఆదరణ కరువై లంబాడా గిరిజనుల బతుకులు దుర్భరమయ్యాయని, తెలంగాణలో సీఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి బంజారాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని తెలిపారు. తండాల్లో ఎమ్మెల్యే పెద్ది సీసీ రోడ్లు, తారు రోడ్ల వేయించారని పేర్కొన్నారు. ప్రచారంలో


ఇటుకాలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


దుగ్గొండిలో బీఆర్ఎస్ నాయకులతో ప్రచారం

మండల ఎస్టీ సెల్ నాయకులు గుగులోత్ రామునాయక్, గుగులోత్ సురేందర్‌నాయక్, భూక్య గోలియానాయక్, ఆంగోత్ శ్రీనివాస్‌నాయక్, జాటోత్ రాజ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

### బుధరావుపేటలో..

ఖానాపురం: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోరుతూ బుధరావుపేటలో పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, ఖానాపురంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. పెద్దిని గెలిపించుకుంటేనే అభివృద్ధి జరుగుతుందని కోరారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ముగ్దుంపురంలో ప్రచారంలో నాయకులు


ద్వారకపేట 7వ వార్డులో కౌన్సిలర్ రాజు


అర్వయ్యపల్లిలో ఎస్టీ సెల్ నాయకుల ప్రచారం

# గిరిజన బంధుతో ఆర్థిక చేయూత

### ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్

నర్సంపేట, నవంబర్ 15: సీఎం కేసీఆర్ గిరిజన బంధు ఇస్తామని ప్రకటించడం హర్షనీయమని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. బుధవారం పార్టీ స్థానిక కార్యాలయంలో లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల ఆర్థిక బలోపేతానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లు 6శాతం నుంచి 10శాతానికి పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని చెప్పారు. 500 జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించారన్నారు. ఈనెల 7న లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులతో హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావుతో చర్చలు జరపగా, సీఎం కేసీఆర్ వరంగల్ జిల్లా పాలకుర్తి సభలో తెలంగాణ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే గిరిజన బంధు ఇస్తామని ప్రకటించారని తెలిపారు. రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, గిరిజనులకు పోడు భూముల రీ సర్వే చేయించి పట్టాలు ఇవ్వాలని ఎల్‌హెచ్‌పీఎస్ కోరిందని పేర్కొన్నారు. ఇప్పటికే గిరిజనులకు హైదరాబాద్‌లో బంజారా భవన్‌ను రూ.10 కోట్లతో నిర్మించి అందుబాటులోకి తెచ్చారన్నారు. గిరిజనులు అందరూ కారు గురుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య జగన్‌నాయక్, గుగులోత్ బాలునాయక్, బానోత్ హర్యనాయక్, బానోత్ వెంకన్న, అశోక్, కిషన్, చంద్రు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్